
కరీంనగర్ సూర్య
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
సోమవారం 25 డిసెంబర్ 2023 8 పేజీలు



# ఆన్లైన్ లోన్లపై అప్రమత్తంగా ఉండండి..

## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**సూర్య సిరిసిల్ల టౌన్**

సైబర్ నేరగాళ్లు ఆశ,భయం అనే రెండు అంశాల మీద సైబర్ నేరస్తులు సైబర్ నేరాలు చేస్తుంటారని అవసరాల కోసం లోన్ యాప్ లను ఆశ్రయించి మోసపోవద్దని,మీకు లోన్ ఎలిజిబిలిటీ ఉందని వచ్చే ఫోన్ కాల్స్,మెసేజ్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. అదేవిధంగా నకిలీ లాటరీలు,నకిలీ ఉద్యోగ ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పింక్ వాట్సాప్ పేర్లతో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం (మిగతా 2లో)

# డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీలో అక్రమాలపై కదులుతున్న డొంక

## - సిద్ధమవుతున్న అనర్హుల జాబితా

## - దళారుల గుండెల్లో దడ



**సూర్య జగిత్యాల**

గత ప్రభుత్వం పంపిణీ చేసిన డబుల్ బెడ్రూం ఇండ్ల కేటాయింపులో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని, అనర్హులకు డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించడం పట్ల విచారణ చేపట్టాలని ప్రస్తుత అధికార పార్టీ నాయకులు జిల్లా అధికార యంత్రాం గాన్ని కోరినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అనర్హుల జాబితా సిద్ధమవుతున్నట్టు తెలిసింది. దీంతో డబుల్ బెడ్రూం ఇండ్లలో అక్రమాలకు పాల్పడిన దళారుల గుండెల్లో దడ మొదలయినట్టు వినికిడి డబుల్ బెడ్రూం ఇండ్ల కేటాయింపుల్లో జిల్లా యంత్రాంగం కూడా విచారణ జరుపుతున్నట్లు తెలిసింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రం లో ఎక్కడా లేని విధంగా ప్రతిష్టాత్మకంగా నిర్మించిన జగిత్యాలలోని డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో రెవెన్యూ అధికారులు, తహసీల్దార్, ఆర్డీవో స్థాయిలో లబ్దిదారుల ఎంపిక, పరిశీలన, విచారణ చేపట్టి ఎంపిక పూర్తి చేసి, తిరస్కరించిన వారిని సైతం కొందరు దళారులు లబ్దిదారుల జాబితాలో చేర్చినట్టు వాదన వినిపిస్తుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు పారదర్శకంగా చేసిన జాబితాలో స్థానికేతరులుగా ఏలా చోటు వచ్చిందనే విషయం జగిత్యాల పట్టణంలో అప్పట్లో చర్చానీయాంశంగా మారింది. జిల్లాలోని నూకపెల్లి ప్రాంతంలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ ఇండ్ల 4520లకు గాను3722 లబ్ధి దారులకు గత అక్టోబర్లో అప్పటి మంత్రి కేటిఆర్ (మిగతా 2లో)



# అంగరంగ వైభవంగా శ్రీ వారి బ్రహ్మోత్సవాలు

## - ఫిబ్రవరి 11వ తేదీ నుండి 18 వ తేదీ వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాల నిర్వహణ

## - మాజీ మంత్రి,ఎమ్మెల్యే గంగుల కమలాకర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని స్థానిక మార్కెట్ రోడ్డులోని శ్రీ లక్ష్మి పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఏటా నిర్వహించే శ్రీ శ్రీ లక్ష్మి పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను ఈ సారి కూడా అంగరంగ వైభవంగా (మిగతా 2లో)

# నా విజయం వేములవాడ నియోజకవర్గ ప్రజల విజయం

## - ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
## - రుద్రంగి కృతజ్ఞత ర్యాలీకి హాజరైన ఆది
## - మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ

**సూర్య రుద్రంగి**



2 లో..

# బస్ సౌకర్యం లేని గ్రామాలు ఎన్నో..?

## - మహాలక్ష్మి పథకం సద్వినియోగం చేసుకోలేకపోతున్న మహిళలు

**సూర్య కోనరావుపేట**



తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళలకు ఉచిత ప్రయాణా న్ని కల్పించింది. కానీ మండలంలోని బస్ సౌకర్యం లేని గ్రామాలు చాలా ఉన్నాయి. దేవుడు వరం ఇచ్చినా పూజారి కనికరించలేదన్నట్లుగా మండల పరిధిలోని మహిళల పరిస్థితి కోనరావుపేట మండలంలో తండాలతో కలిపి 28 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గ్రామపంచాయతీలుగా ఉన్నప్పటికీ కూడా ఇప్పటికే బస్ సౌకర్యం లేదు. రామన్నపేట, మంగలపల్లి, గోవిందరావుపేట తండా, కమ్మరిపేట తండా గ్రామపంచాయతీలకు బస్ సౌకర్యం లేదు. ఈ గ్రామాలలో బస్సు సౌకర్యం లేనందున (మిగతా 2లో)

# అంగరంగ వైభవంగా శ్రీ వారి బ్రహ్మోత్సవాలు

**(మొదటి పేజి తరువాయి)**

నిర్వహించనున్నట్లు మాజీ మంత్రి, కరీంనగర్ శాసన సభ్యులు గంగుల కమలాకర్ తెలిపారు. గత ఆరు సంవత్సరాలుగా వైభవంగా నిర్వహించిన మాదిరిగానే ఈ సంవత్సరం సప్తమ బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల నిర్వహణ తేదీల వివరాలను ఆదివారం దేవాలయంలో ఆలయ కమిటీ సమక్షంలో వివరించారు. ఫిబ్రవరి 11 వ తేదీన అధ్యయనోత్సవాలతో ప్రారంభమయ్యే ఈ బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 18వ తేదీన శోభాయాత్రతో ముగియనున్నట్లు తెలిపారు కనీవిని ఎరుగని రీతిలో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణలో భాగంగా తన వంతుగా 5 లక్షల రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, బీ ఆర్ ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్, కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్, ఆలయ ఈఓ ఉడుతల వెంకన్న, ఆలయ వంశ పారంపర్య ధర్మకర్తలు చకిలం శ్రీనివాస్, గంగాధర్, ఆలయ డైరెక్టర్ పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గందే మహేష్, నేతి రవి వర్మ, దుడ్డెల శ్రీధర్, గంప రమేష్, గోవిందపతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**ఫిబ్రవరి 11వ తేదీన అధ్యయనోత్సవాలు**

తేది. 12-02-2024 సోమవారం, తదియ "అంకురార్పణ" పుట్టమన్ను తీసుకురావడం. సా? 5:00 గం?లకు విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, రక్షబంధనం, అంకురార్పణ, "శేషావాహనసేవ"

తేది. 13-02-2024 మాఘ శు? చవితి మంగళవారము ఉ? 7:30 ని.ఎలకు యాగశాలలో ప్రవేశం, అగ్నిప్రతిష్ఠ, ద్వజారోహణ ఉ? 9:00 గం?లకు "సూర్యప్రభ వాహనసేవ" సాయంత్రం 6:00 గం?లకు బేరి పూజా, నిత్య పూర్ణహుతి, బలిహరణము "చంద్రప్రభ వాహన సేవ"

తేది. 14-02-2024 మాఘ శు? పంచమి బుధవారము 10 గం?లకు "కల్ప వృక్ష వాహన సేవ" సా.ఎ 5:00 గం.ఎలకు ఎదుర్కోళ్ళ ఉత్సవము, అశ్వవాహన, గజవాహన సేవ.

తేది. 15-02-2024 మాఘ శు? షష్ఠి గురువారము "శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి, లక్ష్మీనారాయణ స్వామి వారి కళ్యాణోత్సవం" సా? 6:00 గం?లకు "గరుడ వాహన సేవ"

తేది. 16-02-2024 మాఘ శు? సప్తమి శుక్రవారము ఉ? సింహ వాహన సేవ, బలిహరణ, తీర్థప్రసాద గోష్ఠిసా? 6:00 గం?లకు హనుమత్ వాహన సేవ"

తేది. 17-02-2024 మాఘ శు? అష్టమి శనివారము ఉ? మహాపూర్ణాహుతి, చక్ర వసంతోత్సవం. సా?4:00 గం.ఎల నుండి "పుష్పయాగం" ద్వాదశారధన, సప్తాప వర్ణములు, ద్వజారోహణ, ఏకాంతసేవ, పండిత సన్మానము. తేది 18 చివరి రోజున రామ్ నగర్ లోని మార్క్ ఫెడ్ ప్రాంగణం నుండి ఆలయం వరకు శోభా యాత్ర

# నా విజయం వేములవాడ నియోజకవర్గ ప్రజల విజయం

**సూర్య రుద్రంగి**

నా విజయం వేములవాడ ప్రజల విజయంగా భావిస్తూ ఈ విజయాన్ని ప్రజలకు అంకితం చేస్తున్నానని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం రుద్రంగి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా కృతజ్ఞత సభకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అక్కడి నుండి కృతజ్ఞత ర్యాలీని ప్రారంభించారు. హనుమాన్ ఆలయం వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఇంద్ర చౌక్ మీదుగా రుద్రంగి బస్టాండ్ వరకు ర్యాలీ కొనసాగింది. ఆది శ్రీనివాస్ కు గజమాలతో పార్టీ శ్రేణులు ఘన సత్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తాను ఈ ఊరి బిడ్డగా తనను ఆదరించి ఎన్నికల్లో తన గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరిని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాను అన్నారు. వారికి ఏ ఆపద ఉన్న గతం లాగే తనకు సమాచారం అందించితే ఆదుకుంటానని ఆ సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. వారం పది రోజుల్లో రుద్రంగిలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం కొరకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. రుద్రంగిలో డిగ్రీ కళాశాల, ప్రభుత్వ కార్యాలయాలు, రైతులకు ధాన్యం ఆరబెట్టేందుకు మార్కెట్ స్థలాన్ని ఎంపిక చేసే విధంగా త్వరలోనే కార్యాచరణ రూపొందిస్తామన్నారు. తన మదిలో ఈ ప్రాంతాన్ని సాగునీటి రంగంలో, వ్యవసాయ రంగంలో, ఉపాధి రంగంలో, విద్యారంగంలో అనేక మార్పులు తేవాలన్న తన ఆలోచనను గ్రామాలలో ప్రజలతో పంచుకొని ప్రజల అభిప్రాయాలను సేకరించి దానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటాను అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా రెండు గ్యారెంటీలు అమలు చేశామని మిగిలినవి హామీలను 100 రోజుల్లో తప్పకుండా అమలు చేసి తీరుతామన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక వాటిని అధిగమించే ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యచరణ రూపొందిస్తున్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీకి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని రానున్న రోజుల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని తెలిపారు. గ్రామంలో తనకు ఇంత పెద్ద ఎత్తున స్వాగతం పలికి కృతజ్ఞత సభలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొమురె శంకర్ ఆది శ్రీనివాస్ ను శాలువాతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని అందించారు. కృతజ్ఞత సభ హాజరైన ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూం జలపతి గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి సర్పంచ్ తర్రె ప్రభలత-మనోహర్, నాయకులు బైరి గంగ మల్లయ్య, చెలుకల తిరుపతి, పొద్దుపొడుపు లింగారెడ్డి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, పల్లి గంగాధర్, గండి నారాయణ, ఎర్రం గంగ నర్సయ్య, తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, అల్లూరి సంతోష్ రెడ్డి, మాడిశెట్టి అభిలాష్, సూర యాదయ్య, గుగ్గిళ్ళ వెంకటేశం, ఇప్ప మహేష్, దువ్వాక గంగాధర్, దయ్యాల శ్రీనివాస్, కట్కూరి దాసు, తర్రె లింగం, గడ్డం స్వామి, గంధం మనోజ్, మారంపల్లి రాజ్ కుమార్, పుట్కపు మహిపాల్ రెడ్డి, ధర్నా మల్లేశం, పూదరి మహిపాల్, ఆకుల గగన్, చెలుకల శ్రీకాంత్, సిరికొండ రవీందర్, దేశవేని శ్రీనివాస్, తంగెళ్ల రాహుల్, గండి అశోక్, ఆకుల మనీ తో పాటు పెద్ద ఎత్తున మహిళలు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.









# ఆన్లైన్ లోన్లపై అప్రమత్తంగా ఉండండి..

**(మొదటి పేజి తరువాయి)**

చేస్తుంటారని వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మన వ్యక్తిగత సమాచారాన్ని ఎప్పుడు సామాజిక మాధ్యమాలలో పంచుకో కూడదని ఎందుకంటే సైబర్ నేరగాళ్లు ఇలాంటి అవకాశాల కోసం వేచి చూస్తారని, ఫోన్లు వాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఏదైనా సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే 1930 కి కాల్ చేస్తే మీరు పోగొట్టుకున్న డబ్బులను తిరిగి పొందేలా చేయవచ్చని అన్నారు.

# డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీలో అక్రమాలపై కదులుతున్న డొంక

**(మొదటి పేజి తరువాయి)**

ప్రొసిడింగ్ పత్రాలను అందించారు. డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో రెవెన్యూయంత్రాంగం, ప్రజాప్రతినిధులు కూడా కఠినంగా వ్యవహరించి అసలైన లబ్దిదారుల ఎంపిక కోసం దరఖాస్తుల పరిశీలన చేపట్టి స్థానికంగా రేషన్ కార్డు కల్గిన వారికి మాత్రమే లబ్దిదారుల జాబితాలో చోటు కల్పించారు. అయితే బీర్పూర్, సారంగాపూర్, మెడిపల్లి, ధర్మపురి మండలాలకు చెందిన వారితో పాటు జగిత్యాల రూరల్ మండలంలోని గ్రామాలకు చెందిన సుమారు 100 మంది లబ్దిదారులు జాబితాలో చేర్చడం చర్చానీయాంశంగా మారింది. ఉన్నతాధికారులు జోక్యం లేకుండానే కింది స్థాయి ఉద్యోగులు, ఆపరేటర్లు విచారణలో తిరస్కరించిన దరఖాస్తుదారుల పేర్లు నేరుగా తుదిజాబితాలో చేర్చడంతోఅనర్హులు దర్జాగా డబుల్ బెడ్రూం ఇండ్ల ప్రొసిడింగ్లు పొందారని విమర్శలు విన్పించాయి. విచారణ, పరిశీలనలోనే చాలా మంది అనర్హులను రెవెన్యూ అధికారులు తొలగించగా, చివరి జాబితా లో అనర్హులు ప్రొసెడింగ్లు పొందడం చూస్తే కొంతమంది దళారులు స్థానికేతరుల నుండి పెద్ద ఎత్తున డబ్బులువసూలు చేసి అర్హుల జాబితాలో చేర్పించినట్లు విమర్శలు విన్పించాయి.

**- స్థానికేతరులను లిస్టులో చేర్చిన జైనాకు చెందిన దళారి....?**

డబుల్ బెడ్ రూం ల అర్హుల లిస్టులో స్థానికేతరులను చేర్చడంలో ధర్మపురి మండలం జైనాకు చెందిన ఓ దళారి కీలక పాత్ర పోషించినట్టు తెలిసింది. ఇతను అనర్హులు ఒక్కొక్కరి నుండి సుమారు 2లక్షల వరకు వసూలు చేసి వాటిలో మరికొందరు దళారులకు వాటాలు పంచినట్టు జిల్లాలో ప్రచారం జరుగుతుంది. జైనా, రాజారం, దమ్మన్నపేట, బీర్పూర్ మండల కేంద్రం, నరసింహుల పల్లి తదితర గ్రామాల నుండి అనర్హులను అర్హుల జాబితాలో చేర్చడానికి డబ్బులు భారీగా చేతులు మారినట్టు సమాచారం. అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఓ ఆపరేటర్, ఓ మీ సేవా నిర్వాహకున్ని అరెస్ట్ చేయగా వీరిద్దరు బీర్పూర్ మండలానికి చెందిన వారే కావడం, ఈ గ్రామాలు జైనా గ్రామానికి అత్యంత సమీపంలో ఉండటం, బీర్పూర్ మండలంలో జైనా దళారికి బంధువులు ఉండటం అనుమానాలను బలపరుస్తోంది. జిల్లా అధికార యంత్రాంగం డబుల్ బెడ్ రూంల పంపిణీ లో జరిగిన అక్రమాలపై ధర్యాప్తు చేపట్టి, అందుకు బాధ్యులైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుని అర్హులకు న్యాయం జరిగేలా చుడాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# బస్ సౌకర్యం లేని గ్రామాలు ఎన్నో..?

**(మొదటి పేజి తరువాయి)**

మహాలక్ష్మి పథకాన్ని మహిళలు వినియోగించుకోలేకపోతున్నారు. గ్రామాల నుండి జిల్లా కేంద్రానికి ప్రయాణం చేయాలంటే ఆటోలో ప్రయాణం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం కల్పించినప్పటికీ ఉచిత ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం బస్ సౌకర్యం లేని గ్రామాలకు గుర్తించి బస్ సౌకర్యం ఏర్పాటు,చేసి ట్రిప్పుల సంఖ్యను పెంచాలని మహిళలు కోరుతున్నారు.

## బస్ సౌకర్యం కల్పించాలి



**కాదాసు సంతోష్,రామన్నపేట సర్పంచ్**

జిల్లా కేంద్రానికి 8 కి.మీ దూరంలో ఉన్న మా గ్రామానికి బస్ సౌకర్యం లేదు,పలుమార్లు అధికారులకు విన్నవించుకున్న బస్ సౌకర్యం కల్పించ లేదు. దీని వల్ల ప్రజలు ముఖ్యంగా మహిళ లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం హర్షనీ యం. అయినప్పటికీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు సౌకర్యాన్ని ఉపయోగించుకోలేకపోతున్నాం. రాష్ట్రప్రభుత్వం,అదికారులు బస్ సౌకర్యం కల్పించాలి.

## మా గ్రామానికి రోడ్డు వేసి బస్సులు నడపాలి



**వెలిశాల సంతోష్,సర్పంచ్,మంగళపల్లి**

మా గ్రామానికి తారు రోడ్డు వేసి బస్సు సౌకర్యం కల్పించాలి. గత ప్రభుత్వం రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. కానీ ఎన్నికల కోడ్ రావడంతో టెండర్ ప్రక్రియ జరుగలేదు. మా గ్రామా నికీ బస్సులు రాకపోవడంతో గ్రామమహిళలు మహాలక్ష్మీ పథకా నికి దూరమవుతున్నారు. కొత్త ప్రభుత్వం మాఊరికి రోడ్డు వేసి బస్సులను నడిపించాలి.

# ఆలయ అభివృద్ధికి విరాళం అందజేసిన ఎన్ ఆర్ఐ ఐలు

## - దాతలకు కృతజ్ఞతలు తెలిపిన కమిటీ సభ్యులు



**సూర్య, చొప్పదండి**

చొప్పదండి పట్టణంలో నిర్మాణమైన శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయ అభివృద్ధికి చొప్పదండి పట్టణానికి చెందిన గుర్రం చంద్రకళ ౹-స్వర్గీయ గుర్రం తిరుపతి రెడ్డి ల కుమారులు గుర్రం విజయభాస్కర్ రెడ్డి,డాక్టర్ గుర్రం అనంద రెడ్డి ఎన్ ఆర్ ఐ యు ఎస్ వారు ఆలయ అభివృద్ధి కొరకు 51వేల రూపాయలను మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్ చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ చొప్పదండి పట్టణంలో నిర్మాణమైన వెంకటేశ్వర మణికంఠ ఆలయం అభివృద్ధికి విరాళం అందజేస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఆలయ చైర్మన్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కొరకు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ అయ్యప్ప ఆలయ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్ దృష్టికి తీసుకుపోగానే స్పందించి దాతలను సంప్రదించి ఆలయ అభివృద్ధికి 51వేల రూపాయలను అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జనవరి 7న ఆలయ వార్షికోత్సవం ఉన్నందున గుడి కలర్ ల కోసం దాతలను సేకరించిన చంద్రశేఖర్ గౌడ్ కు ఆలయ కమిటీ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధి కొరకు దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. కార్యక్రమం లో అయ్యప్ప స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా జ్ఞాన సరస్వతి నగర సంకీర్తన

**సూర్య,చొప్పదండి**

చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయ బ్రహ్మోత్సవ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం నగర సంకీర్తనను నిర్వహించారు.జ్ఞాన సరస్వతి ఆలయం నుండి అమ్మవారి వ్రతము నగర సంకీర్తనకు ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ చౌరస్తా వద్ద జ్ఞాన సరస్వతి సేవాదళ్ పలువురు విద్యార్థుల బృంద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా చుపర్ లను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో నగర సంకీర్తనలో భాగస్వాములు అయ్యారు. పట్టణంలోని పురవీధుల గుండా శోబయాత్ర దేదీప్యమానంగా కొనసాగింది. పలువురు పట్టణవాసులు అమ్మవారి రథం వద్దకు వచ్చి పూజా కార్యక్రమాలు నిర్వహించుకొని నారీకేళం సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవ్య కుమారులు భక్తులకు ఆశీర్వచనాలను అందజేశారు. ఈ బ్రహ్మోత్సవాలు జగన్నాథ శ్రీశ్రీ విష్ణువర్ధనాచార్యుల ఆధ్వర్యంలో పురోహితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు ఆలయ కమిటీ నిర్వాహకులు సభ్యులు పాల్గొన్నారు.

## వ్యవసాయ బావులను కూల్చకూడదని టిప్పర్లను అడ్డుకున్న రైతులు

**సూర్య గన్నేరువరం**

డి14 కెనాల్ పక్కన ఉన్నటువంటి వ్యవసాయ బాలులను కూల్పోద్దని ఇరిగేషన్ అధికారులను వేడుకొన్న వినకుండా రైతులను భయభ్రాంతులకు గురి చేస్తూ దౌర్జన్యంగా వ్యవసాయ బావులను కూల్చకూడదని టిప్పర్లను రైతులు అడ్డుకున్నరు. వీరు మాట్లాడుతూ రెండు మూడు నెలలు సమయం కావాలని ఇరిగేషన్ అధికారులను రిక్వెస్ట్ చేసిన వినకుండా కూల్చడానికి వస్తే టిప్పర్లకు అడ్డంగా కూర్చుని ధర్నా చేయడం జరిగిందని అన్నారు. వెంటనే ఇరిగేషన్ అధికారులు మూడు నెలల సమయం ఇవ్వాలని లేని పక్షంలో రైతులు ఆత్మహత్య చేసుకుంటారని ,వెంటనే ప్రభుత్వం ఇరిగేషన్ అధికారులకు బావులను కూల్పోద్దని గునుకుల రాజేందర్ రెడ్డి, నాగపూర్, సతీష్, సొల్లు అజయ్ వర్మ కోరారు.





## మృతుని కుటుంబానికి సామూహిక పొదుపు నిధి అందజేత

**సూర్య, హుజురాబాద్**

ఇటీవల మృతి చెందిన హుజురాబాద్ మాధవ పురుషుల పొదుపు సంఘం సభ్యుడైన ఎర్ర నాగరాజు భార్య ఎర్ర రేణుక కు ఆదివారం సామూహిక నిధి నుండి 33,430 ల రూపాయల నగదు సంఘ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా మాధవ పురుషుల పొదుపు సంఘం అధ్యక్షులు తొర్రి రవి మాట్లాడుతూ సంఘ సభ్యులు ఖచ్చితంగా సామూహిక నిధి సభ్యత్వం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు కొలిపాక కార్తీక్, సభ్యులు పసుల స్వామి, అశోక్, మామునూరి ప్రవీణ్, ముప్పు రాజు, కొలిపాక భరత్, ఘణకులు ప్రతాప మహేష్, మృతుని కుమార్తె ఎర్ర అక్షయ తదితరులు పాల్గొన్నారు.



## జమ్మికుంటలో ఘనంగా అయ్యప్ప అరట్టు ఉత్సవం

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల పూజా మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి ఇందులో భాగంగా ఆదివారం అయ్యప్ప స్వామి రథయాత్ర ఆలయ కమిటీ అధ్వర్యంలో కన్నుల పండువగా నిర్వహించారు. అయ్యప్ప దేవాలయం నుండి గాంధీ చౌరస్తా వరకు భక్తి పాటలు కోలాటాల నడుమ రథయాత్ర అత్యంత వైభవంగా కొనసాగింది. అయ్యప్ప దీక్ష స్వాములు,భక్తులు తన్మయత్వంతో నృత్యాలు చేశారు. అయ్యప్ప నామ స్మరణతో పట్టణం మారుమోగింది.సంవత్సరం నిత్యం పూజలు అందుకునే అయ్యప్ప స్వామి దేవాలయం నుండి బయటకు వచ్చి భక్తులకు దర్శనం ఇచ్చారు భక్తులు భక్తి శ్రద్ధలతో మంగళ హారతులతో ఆహ్వానం పలికి కొబ్బరికాయలు కొట్టి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు పట్టణంలోని ప్రధాన వీధులలో శోభయాత్ర నిర్వహించి తిరిగి అయ్యప్ప ఆలయానికి చేరుకున్నారు.

## బ్లాంకెట్‌ల పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం పన్నూర్ గ్రామం లో వృద్ధులకు మరియు పేదవారికి సెంటినరీ కాలనీ కి చెందిన ప్రవీణ్ లేవి, సర్పంచ్ అల్లం పద్మ తిరుపతి చేతుల మీదుగా బ్లాంకెట్ లను పంపిణీ చేశారు. చలి తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా ఇట్టి బ్లాంకెట్ లను వృద్ధులకు మరియు పేదవారికి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి స్వచ్ఛంద సేవలను చేస్తున్న ప్రవీణ్, లేవి, అభిలాష్, గిరవేని రాములు, తొట్ల సాగర్, ప్రవీణ్, సాయి రాజ్ లను సర్పంచ్ అభినందించారు.





## ఎలక్ట్రీషన్ పోచయ్య కుటుంబానికి పరామర్శ

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో ఎలక్ట్రిషన్ విభాగంలో పని చేస్తున్న బోరగాల పోచయ్య తల్లి అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం పోచయ్య కుటుంబాన్ని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ హుజురాబాద్ కమిటి నాయకులు హాజరై ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ అధ్యక్షులు ఎండీ. అజ్జు, ప్రచార కార్యదర్శి బోరగాల కుమార్, రాజు, సభ్యులు నర్సయ్య, సతీష్, కుమార్, సాంబయ్య, శ్రీను, సంపత్, బాబు, ప్రశాంత్, ప్రేమ్, జయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామస్వామి వర్ధంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

నాస్తిక ఉద్యమ పితామహుడు, మానవతావాది, సంఘ సంస్కర్త, ద్రావిడ ఉద్యమ నాయకుడు, హేతువాది పెరియర్ ఇవి రామస్వామి 50వ వర్ధంతి వేడుకలు హుజురాబాద్ పట్టణంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మానవతావాది వికాస వేదిక నాయకులు రో%శీ%టాల బుచ్చయ్య రామస్వామి చిత్రపటం వద్ద పూలమాల వేసి మౌనం పాటించారు. రామస్వామి దేశ ప్రజలకు అందించిన సంఘ సంస్కరణలను ఆయన స్మరించుకున్నారు. ప్రజలు పెరియార్ ఇవి రామస్వామిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆయన అన్నారు.

## 27న దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ, అలిమ్ కో సహకారంతో, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 27న వికలాంగులకు సహాయ ఉపకరణాల ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నామని జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి ఒక ప్రకటనలో తెలిపారు.కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అలిమ్ కో అధ్వర్యంలో గతంలో నిర్వహించిన ఎంపిక శిబిరంలో పాల్గొన్న వికలాంగులలో 731 మంది వివిధ ఉపకరణాల పంపిణీకి ఎంపికయ్యారని తెలిపారు. వారికి ట్రై సైకిల్స్, వీల్ ఛైర్స్, బ్యాటరీ ట్రై సైకిల్స్, వినికిడి పరికరాలు, వాకింగ్ స్టిక్స్ వంటి ఉపకరణాలు అందించనున్నామని పేర్కొన్నారు. ఈనెల 27 న కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో ఉదయం 9 గంటల నుండి ఈ పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇదివరకే ఎంపిక శిబిరాలు నిర్వహించినప్పుడు అక్కడికి హాజరై పేర్లు నమోదు చేసుకొని సహాయ ఉపకరణానికి ఎంపికైన దివ్యాంగులు అందరూ హాజరుకావాలని కోరారు. ఎంపికైన వారందరికీ ఐ.సి.డి.ఎస్ సూపర్ వైజర్లు, అంగన్వాడి టీచర్ల ద్వారా సమాచారం అందించనున్నామని తెలిపారు. ఎంపికైన వారు ఆధార్ కార్డు, సదరం సర్టిఫికెట్, ఆదాయ ధ్రువీకరణ పత్రం లేదా తెల్ల రేషన్ కార్డు, రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలతో పాటు ఇదివరకు ఉపకరణాల ఎంపిక క్యాంపులో నమోదు చేసుకున్న రసీదు తీసుకొని రావాలని సూచించారు. ఉపకరణం పొందిన ప్రతి దివ్యాంగుడి ఫోటోతో పాటు అందించిన ఉపకరణం వివరాలను అర్జున్ పోర్టల్ లో నమోదు చేసి, ఆ తర్వాతే ఉపకరణం అందిస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు అలిమ్ కో, జిల్లాలోని వివిధ శాఖల సమన్వయంతో పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

# మేరు కులానికి సహాయసహకారాలు అందిస్తాం

**సూర్య జగిత్యాల**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున బీసీ కులానికి చెందిన మేరు కులస్థులకు సహాయ సహకారాలు అందివ్వడం జరుగుతుందని, మహిళలకు జూకి కుట్టు మిషన్లను ప్రభుత్వం ద్వారా విడత వారీగా అందించే ప్రయత్నం చేస్తామని ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే.డా.యం.సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం జగిత్యాల పట్టణ మేరు సంఘం సమావేశ మందిరంలో జిల్లా మేరు సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఇరువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీ స్కిం లో ఇప్పటికే మహాలక్ష్మి పథకం లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య శ్రీ పథకం ని అమలు చేయడం జరిగిందని, మిగిలిన పథకాలు కూడా ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని,మేరు కులస్తుల సమస్యలు, వారికి కావలసిన సదుపాయాల కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే డా.యం. సంజయ్ కుమార్ మాట్లాడుతూ మేరు కులానికి గతంలో నిధులు మంజూరు చేయడం జరిగిందని, కుల సంఘ అభివృద్ధి కి తనవంతు సహకారం అందివ్వడం జరిగిందని, టి.ఆర్.నగర్ లో వివిధ కుల సంఘాలకు స్థలం మంజురి కోసం ప్రపోజల్ ఇవ్వడం జరిగిందని,మేరు కుల సంఘానికి కూడా ప్రభుత్వ%శీ% ద్వారా మంజూరికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిషనర్ పోడిశెట్టి. అనిల్ కుమార్,వార్డు కౌన్సిలర్ దాసరి లావణ్య ప్రవీణ్, సంఘ సేవకులు ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గట్ల రమేష్, పట్టణ అధ్యక్షుడు మడిశెట్టి మల్లేశం, జిల్లా కన్వీనర్ వెన్న మహేష్, మాజీ జిల్లా అధ్యక్షుడు గట్ల హన్మండ్లు, ఉపాధ్యాక్షులు గట్ల ప్రతాప్, ప్రధాన కార్యదర్శి కొట్టురి రమేష్, సహాయ కార్యదర్శి వోదెల గంగాధర్, కోశాధికారి రామగిరి.శ్రీనివాస్,కొక్కు శ్రీనివాస్, సంగ శ్రీధర్, గట్ల మినయ్య, రామగిరి రామస్వామి, దికొండ గణేష్, కొట్టురి సంజీవ్,యం.పూర్ణేష్, రామగిరి మురళి,గట్ల అనంత స్వమీ, రామగిరి లక్షన్, రామగిరి మురళి, రాపర్తి సతీష్, రాపర్తి శ్రీనివాస్, గట్ల లక్షన్ పట్టణ కార్యవర్గ సభ్యులు,జిల్లాలోని అన్ని మండలాలు,పట్టణాల అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా గుంటి పెరుమాండ్లు కళ్యాణం

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల పట్టణ శివారులోని అతి పురాతన దేవాలయం గుంటి పెరుమాండ్లు దేవాలయం లో ఆదివారం ఆలయ ప్రధాన అర్చకులు చింత సునీలు స్వామి ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం , అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా. ఉదయం 6-00గంటలకు పుణ్యాహ వాచనం,నవగ్రహ, వాస్తు, సర్వతో భద్రమండల రచన ఫల పంచామృత అభిషేకాలు చేశారు.స్వామి వారికి విశేష తులసి అర్చన ,అలివేలు మంగ పద్మావతి కళ్యాణం ఆర్చకులు బ్రహ్మన్న గారి శంకర్ శర్మ, దేశ్ముఖ్ ఫణీంద్ర శర్మ, శ్రీచరణ్ వైభవంగా నిర్వహించారు. అనంతరం స్థాపితా దేవతా హెూమం జరిపారు.ప్రతి సంవత్సరం జరిగే జాతర మహోత్సవం ఈ నెల 27(బుధవారం )జరుగుతుందని అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో పితాంబర్ లలిత,చింత సురేష్ -రాధిక, తిరుక్కొవేల ప్రవీణ్ సంధ్య రూప, శ్రీకర్ సాయి -లక్ష్మి మైథిలి రాజేందర్ రావు మంజుల, రాంచేందర్ లత, ప్రసాద్ పద్మజ పాల్గొన్నారు.

## ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

**సూర్య కోరుట్ల రూరల్**

కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్కో టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వనతడుపుల అంజయ్య మాట్లాడుతూ మెటపెల్లి మరియు. కోరుట్ల పట్టణానికి చెందిన ఐఎంఎ గ్రూప్ డాక్టర్ లు దాదాపు 40 మంది ఈ క్రికెట్ టోర్నమెంట్ పాల్గొన్నట్లు తెలిపారు. క్రికెట్ టోర్నమెంట్ లో కోరుట్ల పట్టణానికి చెందిన . డాక్టర్ అనూపురావు డాక్టర్ రవి కిరణ్. డాక్టర్ జగదీశ్వర్. అండ్ బృందం 20. ఓవర్లకు గాను 220 పరుగులు చేయాగ అలాగే. మెట్పల్లి పట్టణానికి చెందిన డాక్టర్ల బృందం. డాక్టర్ గంగాసాగర్ డాక్టర్ అమరేశ్వర్. మరియు వారి బృందం. 20 ఓవర్లకు. 110 పరుగులు చేసినట్లు గ్రామ సర్పంచ్ వనతడుపుల అంజయ్య. తెలియజేశారు. కోరుట్ల డాక్టర్స్ బృందం విజయం సాధించినట్లు పేర్కొన్నారు. మంచి ప్లేగ్రౌండ్ తో పాటు. అన్ని సౌకర్యాలు దగ్గరుండి చూసుకున్న. అక్షర స్కూల్ యాజమాన్యం సిద్ధార్థ అలాగే వారి అధ్యాపక బృందాన్ని గ్రామ సర్పంచ్ వన తడుపుల అంజయ్య లకు డాక్టర్స్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.





## అయ్యప్ప స్వామి పడి పూజ లో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

**సూర్య,కోరుట్ల టౌన్**

కోరుట్లపట్టణంలోని ప్రకాశం రోడ్డులో వీరవత్తిని దశరథం ఇంటిలో ఆదివారం జరిగిన అయ్యప్ప పడి పూజ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదంలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావుతో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్,చిటిమెల్లి రంజిత్ గుప్త,శ్రీరాముల అమరేందర్,చిలువేరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఎస్సీ వర్గీకరణ చేయాలని ఎమ్మార్పీఎస్ నిరసన

### - కేంద్ర ప్రభుత్వం కమిటీలతో కాలయాపన

**సూర్య ఎండపల్లి**

ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఎమ్మార్పీఎస్ కేంద్ర ప్రభుత్వంపై వ్యతిరేకంగా నిరసన చేస్తూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ ఎమ్మార్పీఎస్ టి యస్ రాష్ట్ర నాయకులు అలాగే కార్యదర్శి లింగంపల్లి లక్ష్మణ్, మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వస్తే 100 రోజులలో ఎస్సీ వర్గీకరణ పార్లమెంటులో ఆమోదిస్తామని మాటిచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ ఇప్పటికీ కమిటీల పేరుతో రోజులు గడుస్తున్న కాలయాపన చేస్తుందని ఎమ్మార్పీఎస్ నాయకులు మండిపడ్డారు ఎస్సీ వర్గీకరణ మాదిగ మరియు ఉప కులాల కొన్ని సంవత్సరాల కోరిక అని అన్నారు అలాగే ఎస్సి వర్గీకరణ చేయకుంటే బిజెపి వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తే కచ్చితంగా ఓడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## గురుకులల్లోప్రవేశాలకు ఆహ్వానం

**సూర్య జగిత్యాల**

గురుకుల పాఠశాల ల్లో 2024-25 విద్య సంవత్సరానికి 5వ తరగతి ప్రవేశలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్ రావు ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. 4 వ తరగతి పూర్తి చేసిన బీసీ, ఎస్టీ, ఎస్సి విద్యార్థులు గురుకులాల్లో చేరెందుకు అర్హులని అన్నారు. జనవరి 6వ తేది వరకు 100 రూపాయలు రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11వ తేది ఉంటుందని మరిన్ని వివరాలకు tgcet. egg. gon.in వెబ్ సైట్ లో సంప్రదించాలని అయన కోరారు.






## క్రిస్మస్ కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సూర్య -కోరుట్ల**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో శనివారం రాత్రి నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ స్థాయి క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొని క్రిస్మస్ కిట్లను క్రైస్తవ సోదరీమణులకు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రైస్తవ సోదరి సోదరులందరు సంతోషంగా క్రిస్మస్ పండుగను జరుపుకోవాలని ముందుస్తుగా ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కేక్ కట్ చేసి, ఆహుతులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో, కోరుట్ల పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు అన్నం అనిల్, మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్, మెట్పల్లి ఎంపీపీ మారు సాయి రెడ్డి నాయకులు బలిజ రాజారెడ్డి, పుప్పాల ప్రభాకర్, పాస్టర్లు సామ్యూల్ నాయక్, బొద్దూరి సతీష్ కుమార్, ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ ప నాయకులు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 26 నుండి 30 వరకు సోషల్ ఆడిట్ గ్రామసభలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి మండలం లో ఈ నెల 26 నుండి 30 వరకు సోషల్ ఆడిట్ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రాజు ఒక ప్రకటన లో తెలిపారు. 26 న రాఘవపూర్, మారేడుగొండ, చీకురాయి, భోజన్నపేట, పెద్దబొంకూర్ , కాసులపల్లి, దేవునిపల్లి ,, హనుమంతుపేట, నిమ్మనపల్లి, 27న తురకల మద్దికుంట , కనగర్తి , రాగినేడు, రంగాపూర్, 28న బొంపల్లి, కొత్త పెల్లి , గోపయ్య పల్లి , గౌ రెడ్డి పేట,29న సబితం, గుర్రంపల్లి, కాపులపల్లి, బ్రాహ్మణ పెల్లి, అప్పన్నపేట, అందుగులపల్లి, రాంపల్లి నిట్టూరు, కుర్మపల్లి, 30న ముత్తారం, మూలసాల పెద్దకల్వల, పాలితం లో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ప్రకటన లో తెలిపారు.

## పురుగుల మందు తాగి ఒకరు ఆత్మహత్య

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

పురుగుల మందు తాగి ఒకరు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని మీర్జంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని పోచంపల్లిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు, మృతుడి కుటుంబ సభ్యులు చెప్పిన వివరాలు ప్రకారం పోచంపల్లికి చెందిన కొప్పుల కృపాకర్(30) గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. గత మూడు రోజుల క్రితం కృపాకర్ తన పంట చేనులో పురుగుల మందు తాగాడు. అది గమనించిన కుటుంబ సభ్యులు పురుగుల మందు తాగిన కృపాకర్ ను మెరుగైన వైద్యం కోసం హనుమకొండకు తరలించారు. హనుమకొండలో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కృపాకర్ ఆదివారం మృత్యువాత పడ్డాడు. మృతునికి భార్యతో పాటు కుమారుడు ఉన్నాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు


## - గరుడ ఆంజనేయ స్వామి ఆలయంలో విగ్రహాల ప్రతిష్టాపన

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ గరుడ ఆంజనేయస్వామి ఆలయంలో ఆదివారం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయంలో నవగ్రహ, నాగదేవత, ధ్వజస్తంబ శిఖర ప్రతిష్టాపన వేడుకలను ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఈర్ల ఓదెలు ఆధ్వర్యంలో ఘనంగా కొనసాగుతున్నాయి. ఆలయంలో విగ్రహాల ప్రతిష్టాపన సందర్భంగా గ్రామ పురోహితులు నిట్టూరి అంబరీష్ శర్మ మాట్లాడుతూ ఆదివారము స్థాపిత దేవత పూజలు, హెూమాలు విగ్రహాలకు జలాధివాసం స్థాపిత దేవత పూజలు, హెూమాలు, దాన్యాధివాసము, పుష్పాదివాసం, పలాధివాసం, శయ్యాది వాసము, హారతి మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వినియోగము



తదితర కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు, అలాగే 25న ఉదయం నుంచి నిత్య పూజలు 9 గంటల17 నిమిషాలకు రోహిణి నక్షత్ర యుక్త మకర లగ్నం పుష్కరాశ, సుముహూర్తమున మహా గణపతి పూజ నవగ్రహ నాగదేవత శిఖర ధ్వజస్తంభ విగ్రహాల స్థిర యంత్ర ప్రాణ ప్రతిష్టాపన విగ్రహ ప్రతిష్టాపన నిర్వహిస్తున్నామని అధిక సంఖ్యలో భక్తులు హాజరై ప్రతిష్టాపన కార్యక్రమాలు విజయవంతం చేయాలని గ్రామ పురోహితులు నిట్టూరి అంబరీష్ శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ ఈర్ల ఓదెలు, కమిటీ సభ్యులు కోరారు. జెడ్ పి టి సి వంగల తిరుపతిరెడ్డి, సర్పంచ్ కొనుకటి మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ ఈద రాజమ్మ- సత్యనారాయణ రెడ్డి, ఎంపీటీసీ కదురు మానస సతీష్,ఉప సర్పంచ్ మేడి తిరుపతి గౌడ్, ఈద జనసేన జిల్లా అధ్యక్షుడు కూస సతీష్, సింగిల్ విండో డైరెక్టర్ లు మస్కు శ్రీనివాస్,ముస్కు తిరుపతి, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ అర్చకులు వాసల మర్రి సత్యనారాయణ శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ ఈర్ల ఓదెలు, పురోహితులు తనుగుల శ్రావణ్ శర్మ, బెజ్జవరం రామచంద్ర శర్మ ,పవన్ శర్మ, ఆలయ అభివృద్ధి కమిటీ సలహాదారు మడ్డి రాజమల్లు, గరుడా ఆంజనేయస్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య పెద్దపల్లి



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**సూర్య సెంటినరీ కాలనీ**

రామగిరి మండలంలోని కలవచర్ల గ్రామానికి చెందిన నౌండ్ల లక్ష్మి కుటుంబానికి ఆదివారం రామగిరి సేవా సమితి సభ్యులు రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆమె భర్త రామస్వామి కి మాజీ జెడ్పీటీసీ గంట వెంకట రమణా రెడ్డి చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆసం రాజు,మంథని రవీందర్, ఆసం మల్లేష్, రొడ్డ సందీప్, ఆసం అజయ్, ఆసం రమేష్, సి హెచ్ సాయి తేజ,యాట ప్రకాష్, యాట అనిల్, సుద్దాల శేఖర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## కల్వచర్లలో 170 మందికి ఉచిత మధుమేహ, బీపీ పరీక్షలు

**సూర్య సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్-పెద్దపల్లి ఆధ్వర్యంలో 180వ దయాబెటిస్ టెస్టింగ్ క్యాంపుని నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపులో 179 మందికి షుగర్ మరియు బీపీ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపు లో పెద్దపల్లి దయబెటీస్ క్యాంప్స్ కోఆర్డినేటర్ లయన్ డా.గంప రోహిత్ పాల్గొని బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి షుగర్, బీపీ తో బాధపడుతున్న వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి అధ్యక్షుడు లయన్ సాదుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దయబెటీస్ ప్రపంచంలో వేగంగా విస్తరిస్తుందని, డయాబెటీస్ అవగాహన లేక చాలా మంది వారిలో డయబెటీస్ ఉందన్న విషయం కూడా తెలియకుండా జీవిస్తున్నారని అన్నారు. ఈ సందర్బంలో లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రపంచవ్యాప్తంగా డయబెటీస్ పై యుద్ధాన్ని ప్రకటించి ఉచితంగా డయబెటీస్ టెస్ట్ లను చేస్తూ అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లయన్ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ జులై-01 వ తేదీ నుండి ఇప్పటివరకు 180 దయబెటీస్, బీపీ క్యాంపుల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపుతున్న లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఉపాధ్యక్షులు లయన్ మీసాల సత్యనారాయణ, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



## శ్రీపాద ప్రాజెక్టు నుండి ముత్తారం మండలానికి సాగునీరు విడుదల

### - మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్న మండల ప్రజలు

**సూర్య ముత్తారం**

శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి ముత్తారం మండలానికి ఆదివారం సాగు నీరును అధికారులు విడుదల చేశారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి ముత్తారం మండలంలోని శుక్రవారం పేట చింతల చెరువులోకి సాగునీరు వచ్చి చేరడంతో మండల గ్రామాలలోని పొలాలకు సాగునీరు అందుతుంది. మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఎల్లంపల్లి శ్రీపాద ప్రాజెక్ట్ నుండి ముత్తారం మండలానికి టూ టీఎంసి నీటిని విడుదల చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. లక్కారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పంజాల కుమార స్వామి, అబ్బు శంకర్ రెడ్డి, దొంతరవేన రమేష్, తాళ్ళపల్లి చంద్రమౌళి, గాజనవేన ఓంకార్, దొరి శ్రీను, అబ్దుల్ ఖలిం, రైతులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి మదాసి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబును కలిసి శుభాకాంక్షలు తెలిపిన రంగయ్యపల్లి కాంగ్రెస్ నాయకులు

**సూర్య ముత్తారం**

హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ శాసనసభ వ్యవహారాల మంత్రి దొద్దిల్ల శ్రీధర్ బాబు ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పలు విషయాలపై చర్చించిన ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామపంచాయతీ లోని రంగయ్యపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో ఖమ్మంపల్లి గ్రామపంచాయతీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు సోమిశెట్టి శ్రీనివాస్, గ్రామ సోషల్ మీడియా కన్వీనర్ సోమిశెట్టి నరేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమిశెట్టి తిరుపతి, తిప్పని రాజేశం, చింతం రాజేశం, సోమిశెట్టి భూమయ్య, సోమిశెట్టి వంశీ, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## సెన్సార్ బోర్డు సభ్యురాలిగా హరిప్రియ

**సూర్య-గోదావరిఖని:**



కేంద్ర ఫిలిం సెన్సర్ బోర్డు సభ్యురాలిగా స్థానిక సీనియర్ జర్నలిస్ట్ నాయిని మధునయ్య కుమార్తె నాయిని హరిప్రియను నియమిస్తూ కేంద్ర సమాచార శాఖ మంత్రిత్వ శాఖ నియామకపు ఉత్తర్వులు జారీ చేసింది. హరిప్రియ హైదరాబాదు లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో జర్నలిజం పోస్టు గ్రాడ్యుయేషన్ చేయగా పలు టీవీ ఛానల్ ల లో జర్నలిస్టుగా రాణిస్తున్నారు. హరిప్రియకు సెన్సర్ బోర్డు సభ్యురాలిగా నియామకం కావడం పట్ల రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సంతోషం వ్యక్తం చేస్తూ ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా ఇండియన్ జర్నలిస్టు యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు నాయిని మధునయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తగరం శంకర్, జిల్లా జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు ఏ.రవీందర్ రెడ్డి, కోశాధికారి సిరిమల్ల మధు హరిప్రియకు శుభాకాంక్షలు తెలిపారు. కాగా తన నియమాకానికి సహకరించిన కేంద్ర మంత్రి, బిజెపి తెలంగాణ చీఫ్ జి.కిషన్ రెడ్డి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ కు హరిప్రియ కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా మల్లికార్జున స్వామి లగ్న పట్నాలు

### - రంగు రంగుల ముగ్గులతో పట్నాలు - ఒగ్గు కళాకారులతో మల్లికార్జున స్వామి కథలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పలు గ్రామాల్లో భక్తులు మల్లికార్జున స్వామి లగ్న పట్నాలను ఆదివారము ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఐదేళ్లకోసారి ఇంట ల్లిపాది కన్నుల పండువగా జరుపుకునే మల్లికార్జున స్వామి పట్నాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. సంక్రాంతి పండుగతో ముగిసిపోయే మల్లికార్జున స్వామి లగ్న పట్నాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. మల్లికార్జున స్వామి ఆశీర్వాదంతో తమ పాడి పంటలు సమృద్ధిగా పండి, పిల్లా పాపలు చల్లగా ఆయురారోగ్యంగా ఉంటామని నమ్మకంతో పట్నాలను వేసుకున్నట్లు భక్తులు తెలిపారు. రంగురంగుల ముగ్గులతో పట్నాలు పరిచి, ఒగ్గు పూజారులు మల్లికార్జున స్వామి చరిత్రను, కథలను ఆలపిస్తూ స్వామివారికి నైవేద్యం, పట్టు వస్త్రాలు, బండారి సమర్పించారు. పట్టువస్త్రాలు, పూలమాలల అలంకరణతో ఆశీర్వవంతులు ఆనంద ఉత్సవాల్లో మునిగారు. ఆడబిడ్డలకు నూతన వస్త్రాలను సమర్పించి ఆశీర్వాదం తీసుకొని అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.





# కార్మికుల ఉద్యోగ భద్రత కోసం ఐక్య కూటమిని గెలిపించండి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో పనిచేసే కార్మికుల ఉద్యోగ భద్రత కోసం ఐక్య కూటమి ని గెలిపించాలని విప్లవ కార్మిక సంఘాల నాయకులు ఐ.కృష్ణ,ఎం.శ్రీనివాస్, జి.రాములు అన్నారు. విప్లవ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ పరిరక్షణ, కార్మికుల ఉద్యోగ భద్రత కోసం విప్లవ కార్మిక సంఘాల ఐక్య కూటమి ఎన్నికల గుర్తు అయిన చక్రంలో సుత్తిని బలపరిచి గెలిపించాలని కార్మికులను కోరారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం 2015 లో తెచ్చిన నూతన మైనింగ్ పాలసీ ఫలితంగా కోల్ ఇండియా తో పాటు దీనిలో భాగంగా ఉన్న సింగరేణి సంస్థ పూర్తి స్థాయిలో ప్రైవేటీకరణ కార్పొరేటర్ పరుగులు తీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పాలసీ ప్రకారం బొగ్గు గనులని పూర్తిస్థాయిలో ఆదానికి అప్పగించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. భూగర్భ గనుల తవ్వకం నిలిపివేయడం ఓసి( ఓపెన్ కాస్ట్) లకు విచ్చలవిడిగా అనుమతులు ఇవ్వడం దేశవ్యాప్తంగా 500 బొగ్గు బ్లాకులను విక్రయానికి పెట్టడం సింగరేణిలో నాలుగు బొగ్గు బ్లాకులను ప్రైవేటు సంస్థలకు అప్పగించడానికి ప్రయత్నాలను ముమ్మరం చేయడం, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వ్యవస్థలను ప్రోత్సహించడం, పర్మినెంట్ ఉద్యోగ అవకాశాల నియామకాలను నిలిపివేయడం ప్రైవేటీకరణలో భాగమేనని పేర్కొన్నారు. గత గుర్తింపు కార్మిక సంఘం ఇతర జాతీయ సంఘాలు అనుసరించిన యాజమాన్యపు పాలకుల సానుకూల విధానాలే సింగరేణి సంస్థలు నెలకొని ఉన్న ప్రస్తుత పరిస్థితి కారణమని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థలో ఉన్న అవినీతి, అక్రమాలకు మెడికల్ బోర్డులో విచ్చలవిడిగా కొనసాగుతున్న లంచాల పరువానికి జాతీయ సంఘాలు గత గుర్తింపు కార్మిక సంఘం బాధ్యత వహించవలసి ఉంటుందని ఆయన వివరించారు. వారసత్వపు ఉద్యోగాలు రాకపోవడానికి ,ఆదాయం పన్ను రద్దు కాకపోవడానికి సొంతింటి కల నెరవేరక పోవడానికి సింగరేణి సంస్థ ప్రైవేటీకరణకు కార్మికుల ఉద్యోగుల ఉద్యోగ అభద్రత కు ప్రాథమిక కారణం సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వంతో పాటు గత గుర్తింపు కార్మిక



సంఘం జాతీయ సంఘాల రాజీ వైఖరే కారణమని వారు తీవ్రంగా విమర్శించారు. యాజమాన్యానికి రాష్ట్ర ప్రభుత్వానికి తొత్తులుగా మారి లోపాయికారి విధానాలతో కొనసాగుతున్న జాతీయ సంఘాలు ప్రస్తుత ఎన్నికల్లో కార్మికుల నుంచి ఓట్లు అడిగే నైతిక అర్హత లేదని అన్నారు. విప్లవ కార్మిక సంఘాల ఐక్య కూటమిని బలపరచాలని ఉమ్మడి గుర్తైనా చక్రం సుత్తి పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో విప్లవ కార్మిక సంఘాల నాయకులు ఎస్. మల్లేష్, కే. విశ్వనాథ్, ఎం.రాయమల్లు, ఈ.నరేష్, బి.అశోక్, ఎం.దుర్గయ్య, ఈ.రామకృష్ణ, ఎం.కొమురయ్య, ఎస్.ప్రసాద్, ఐ.సాంబయ్య, కాంతయ్య, రాజయ్య, రాయపోషం, పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన

**సూర్య,కరీంనగర్ రూరల్**

కరీంనగర్ పద్మనగర్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్,అపోలో రీచ్ హాస్పిటల్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో పద్మా నగర్ మార్నింగ్ గ్రౌండ్లో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది. మొదట ఈ వైద్య శిబిరాన్ని కరీంనగర్ పద్మా నగర్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు



ప్రారంభించగా ఉదయం 6 గంటల నుంచి సుమారు 10 గంటల వరకు శిబిరం నిర్వహించడం జరిగింది. శిబిరానికి 250 మంది వాకర్స్ పరిసర ప్రాంతాల సాధారణ ప్రజానీకం భారీ ఎత్తున తరలివచ్చి వైద్య శిబిరంలో అందుబాటులో ఉన్న వివిధ రకాల పరీక్షలు డాక్టర్ కన్సల్టేషన్ సద్వినియోగం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడైన ప్రమోద్ మాట్లాడుతూ ఈ శిబిరం సాధారణ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడిందని దీర్ఘకాలిక తీవ్రమైన వ్యాధులతో ఇబ్బంది పడుతున్న ఎంతోమంది ఈ శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్నారని, ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించినందుకు అపోలో రీచ్ హాస్పిటల్ యజమాన్యానికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో పద్మా నగర్



మార్నింగ్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సెక్రటరీ గిరిధర్, రామ్ రెడ్డి, సూరన్న, రఘునందన్ రాజు, ఉమాశంకర్, వైద్యురాలు డాక్టర్ శిరీష, అపోలో రీచ్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా హిమవంతరావు జన్మదిన వేడుకలు

**సూర్య, రాయికల్**

రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని సాయిబాబా దేవాలయంలో సాయప్ప ట్రస్ట్ నేత చెన్న మనేని హిమవంతరావు జన్మదిన సందర్భంగా పండితులు శివశర్మ ,గ్రామం నాయకులు ప్రత్యేక పూజలు అర్చనలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. గ్రామం కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న హిమవంత రావు ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సామల లావణ్య వేణు,మాజీ సర్పంచులు నారాయణ గౌడ్, నీరటి శ్రీనివాస్,మాజీమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరు వేణు,నాయకులు అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, జగడం అనంతస్వామి, నేరెళ్ల లక్ష్మయ్య, చంద్రగంటి రవీందర్, ఆడెపు రాము, కువైట్ నరసయ్య, మైపాల్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 26న చైతన్యపురి శ్రీ మహాశక్తి దేవాలయంలో అయ్యప్ప స్వామి పడిపూజ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్లోని మహిమాన్విత అమ్మవార్ల దివ్యక్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలో 26వ తేదీ మంగళవారం రోజున సాయంత్రం 6 గంటలకు జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి ఆశీస్సులతో, శ్రీ కావేటి పరమేశ్వర్ గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం, ఫల పంచామృతాభిషేకం, పుష్పాభిషేకం మరియు దత్తాత్రేయ జయంతి పురస్కరించుకొని ఘనంగా నిర్వహించనున్నారు. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ఇట్టి పూజా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. సమస్త హిందూ బంధువులు, అయ్యప్ప స్వాములు పడి పూజ మహోత్సవంలో పాల్గొని ఆ అయ్యప్ప స్వామి, అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.





## విద్యుత్ లోవోల్టేజ్ సమస్య పరిష్కరానికి కృషి.

**-సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి**

**సూర్య కోనరావుపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో విద్యుత్ లో వోల్టేజ్ సమస్య పరిష్కారం కోసం సెస్ సంస్థ ఎంతో కృషి చేస్తుందని సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి అన్నారు. కోనరావుపేట మండలంలోని నాగారంలో విద్యుత్ లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి నూతన ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేసి ఆదివారం సెస్ వైస్ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..గ్రామాల్లో రైతులకు విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే నా దృష్టికి తీసుకువస్తే సత్వర పరిష్కరానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ వైకుంఠం, రైతులు సెస్ సిబ్బంది పాల్గొన్నారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ

**సూర్య, రాయికల్**

రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన ద్యాగా లచ్చన్న రోడ్డు ప్రమాదంలో శనివారం మృతిచెందగా,వారి కుటుంబ సభ్యులను కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ.జీవన్ రెడ్డి పరామర్శించారు.కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని ఆయన హామి ఇచ్చారు. వీరి వెంట పార్టీ మండల నాయకులు గోపి రాజారెడ్డి,గుర్రం మహేందర్ గౌడ్, యూత్ అధ్యక్షులు సుధీర్ రెడ్డి, స్థానిక నాయకులు మోహన్ రెడ్డి,రాములు,కిరణ్,గంగ రెడ్డి, రాజేశ్వరరావు,రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చేపల అమ్మకాన్ని ఎత్తివేయాలి

**సూర్య, శంకరపట్నం**

కేశవపట్నం అంబేద్కర్ పెట్రోల్ పంపు ఎదుట ప్రధాన రహదారి పక్కనే చేపల అమ్మకాన్ని కొనసాగిస్తున్నారు. అక్కడ చేపలు అమ్మడం వలన పలు గ్రామాల ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. మంచి చేపలలో మురుగు వాసన చేపలు కూడా కలిపి వాటితో అమ్మడం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురయ్యారు. కరోనా వ్యాపించే నైపద్యంలో ఈ షాపులు రోడ్డుపై అమ్మడం వల్ల వచ్చిపోయే వినియోగదారులు ఈ వాసనను పీల్చుకొని రోగాల పాలు అవుతున్నారని, ఇది చూసి చూడనట్టుగా అధికారులు వ్యవహరిస్తున్నారని, గ్రామ సిబ్బంది కూడా ఇటువంటి వ్యాపారులను వారికి కేటాయించిన స్థలాల్లో అమ్ముకోవాలని, అమ్మే సమయంలో మురుగు వాసన వచ్చే చేపలు కాకుండా పరిశుభ్రతమైన చేపలను అమ్మాలని ప్రజలు కోరుతున్నారు. కాగా ప్రజలకు అధిక ధరలు పెంచి అమ్ముతున్నారని పలు ఆరోపణలు ఉన్నాయి.

## మృతుని కుటుంబానికి సామూహిక పొదుపు నిధి అందజేత

**సూర్య, హుజురాబాద్**

ఇటీవల మృతి చెందిన హుజురాబాద్ మాధవ పురుషుల పొదుపు సంఘం సభ్యుడైన ఎర్ర నాగరాజు భార్య ఎర్ర రేణుక కు ఆదివారం సామూహిక నిధి నుండి 33,430 ల రూపాయల నగదు సంఘ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా మాధవ పురుషుల పొదుపు సంఘం అధ్యక్షులు తొర్రి రవి మాట్లాడుతూ సంఘ సభ్యులు ఖచ్చితంగా సామూహిక నిధి సభ్యత్వం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు కొలిపాక కార్తీక్, సభ్యులు పసుల స్వామి, అశోక్, మామునూరి ప్రవీణ్, ముప్పు రాజు, కొలిపాక భరత్, ఘణకులు ప్రతాప మహేష్, మృతుని కుమార్తె ఎర్ర అక్షయ తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రిషన్ పోచయ్య కుటుంబానికి పరామర్శ

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో ఎలక్ట్రిషన్ విభాగంలో పని చేస్తున్న బోరగాల పొచయ్య తల్లి అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం పోచయ్య కుటుంబాన్ని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ హుజురాబాద్ కమిటి నాయకులు హాజరై ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ అధ్యక్షులు ఎండీ. అజ్జు, ప్రచార కార్యదర్శి బొరగాల కుమార్, రాజు, సభ్యులు నర్సయ్య, సతీష్, కుమార్, సాంబయ్య, శ్రీను, సంపత్, బాబు, ప్రశాంత్, ప్రేమ్, జయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం యూనియన్ అధ్యక్షులు మల్యాల నర్సయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో గ్రామపంచాయతీ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు కొత్త ప్రభుత్వంలో అమలు కోసం కార్యచరణ రూపొందించుకోవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ గ్రామాలను పచ్చదనం పరిశుభ్రంగా ఉంచడం కోసం ఎంతో కష్టపడి పనిచేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యల పట్ల గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం జరిగిందన్నారు గ్రామపంచాయతీ కార్మికులు తమను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం అమలు చేయాలని,మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్,బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిగా నియమించాలని, పిఏపీఎస్ఐ



ఉద్యోగ భద్రత కల్పించి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్ల మీద 34 రోజులపాటు సమ్మె చేసిన సందర్భంగా గత ప్రభుత్వం హామీలు ఇచ్చి సమ్మె విరమింపజేసి, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా గ్రామపంచాయతీ సిబ్బందిని మోసం చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటం జరిగిందని గతంలో గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మె చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేలుగా గెలిచిన వారు సమ్మె శిబిరాలను సందర్శించి గ్రామపంచాయతీ సిబ్బంది డిమాండ్లు న్యాయబద్ధమైనవని సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తప్పకుండా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లాలో స్థానికంగా చాలా గ్రామాలలో కార్మికులకు వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని కూడా వెంటనే వేతనాలు అదేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి,యూనియన్ జిల్లా నాయకులు లింగంపల్లి కృష్ణవేణి,వర్కోలు మల్లయ్య,శ్రీనివాస్, గంగరాజు,శేఖర్,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా ప్రారంభమైన 42 వ దత్త జయంతి ఉత్సవాలు

## - తెలంగాణలో నే స్వయంభూ గ వెలసిన ఏకైక దత్త త్రేయ ఆలయం

## - భక్తుల సౌకర్యార్థం కోసం రెండు బోట్లను ఏర్పాటు చేసిన ఆలయ కమిటీ

**సూర్య బోయినపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం వరదవెల్లి లో గుట్టపై స్వయంబుగా వెలసిన దత్తాత్రేయుని 43 వ జయంతి ఉత్సవాలు నేటి నుండి ఈ నెల 27 వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. మూడు రోజులపాటు జరిగే దంత జయంతి ఉత్సవాలకు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా గుట్ట పైకి వెళ్లేందుకు నిర్వాహకులు రెండు బోట్లను ఏర్పాటు చేస్తున్నారు. దత్తాత్రేయగుట్టపై గత 400 ఏళ్ల క్రితం స్వయంగా వెలిచారని 40 సంవత్సరాల నుండి గుట్టపై దత్తాత్రేయ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని అన్నారు .అర్చకులు రత్నాకర్ శర్మ తెలిపారు. గుట్ట జలాశయంలో మునిగి ఉండడంతో కేవలం జయంతి ఉత్సవాలకు గుట్ట పైకి రావడం జరుగుతుందన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలలో మొదటి రోజు అఖండ దీపారాధన ,కలశ స్థాపన, ఏకాదశ రుద్రాభిషేకములు ,హారతి కార్యక్రమం,రెండవ రోజు మంగళవారం అభిషేకాలు దత్త స్వామి జయంతి సందర్భంగా సామూహిక సత్య దత్త వ్రతములు ,గురుపూజ ,హారతి, బజన కార్యక్రమాలు ఉంటాయని, మూడోరోజు బుదవారం అభిషేకములు ,సత్య దత్త వ్రతాలు, హారతి, భజన కార్యక్రమాలు ఉంటాయని మూడు రోజుల పాటు భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారని తెలిపారు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.





# విశ్వకర్మ కార్పెంటర్స్ వెల్ఫేర్ సొసైటీ మొదటి వార్షికోత్సవ వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

విశ్వకర్మ కార్పెంటర్స్ వెల్ఫేర్ సొసైటీ సిరిసిల్ల పాలకవర్గ సభ్యుల ప్రథమ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి,వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాచీన కాలం నుండి నవీన కాలం వరకు సమాజ అభివృద్ధిలో విశ్వకర్మల కృషి ఎనలేనిది అన్నారు. విశ్వకర్మలు ఎంతో నైపుణ్యంతో చక్కని కళాకృతులతో వస్తువులను తయారు చేస్తూ నేడు ప్రతి ఇంటి నిర్మాణం లోను పాలుపంచుకుంటూ అన్ని కులాల, మతాల వర్గాల వారికి సేవలందిస్తూ ప్రతి ఒక్కరిలో సోదరా భావాన్ని కలగజేస్తున్న నిజమైన వాస్తు శిల్పులు అని,అన్ని వర్గాల వారికి నిస్వార్థంగా సేవలు అందించే ఇంజనీర్ లు మన విశ్వకర్మలు



అని అన్నారు. కార్పెంటర్స్ వెల్ఫేర్ సొసైటీ సిరిసిల్ల ఐక్యతను తెలియజేస్తూ నూతన పాలకవర్గం యొక్క మొదటి వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2024 సంవత్సరం యొక్క క్యాలెండర్ను మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ పరిషత్ అధ్యక్షులు శ్రీరాముల వేణుగోపాల చారి,మండల అధ్యక్షులు సనుగుల రవీందర్,కార్పెంటర్ వెల్ఫేర్ సొసైటీ సిరిసిల్ల అధ్యక్షులు రావోజు ప్రవీణ్ ,విశ్వకర్మ కుల బాంధవులు పాల్గొన్నారు.






# సిరిసిల్లలో గీత జ్ఞాన యజ్ఞ వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల గీతా ప్రచార సేవ సమితి ఆధ్వర్యంలో 44వ గీత జ్ఞాన యజ్ఞం గత వారం రోజులుగా జరుగుతుండగా ఆదివారం రోజున ముగింపు వేడుక జరిగాయి. మలయాళ స్వామి గీత ఆశ్రమంలో శ్రీ కోడం నారాయణ అధ్యక్షతన డాక్టర్ జనపాల శంకరయ్య కార్యనిర్వహణలో వారం రోజులుగా గీత జ్ఞాన ఆధ్యాత్మిక ప్రవచనాలు జరుగుతుండగా నేటితో వేడుకలు ముగిసాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి డాక్టర్ పత్తిపాక రఘు హాజరై మాట్లాడుతూ భగవద్గీత పారాయణం వల్ల మానసిక శారీరక ఆధ్యాత్మిక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. డాక్టర్ లీలా శిరీష భగవద్గీత చిన్నప్పుడే అధ్యయనం చేస్తే జ్ఞాపకశక్తి అద్భుతంగా ఉంటుందని,దానితో పాటు మానసిక శారీరక ఆనందాన్ని ఆరోగ్యాన్ని సంపాదిస్తారన్నారు. భగవద్గీత జ్ఞాన బోధకు సంబంధించిన అంశం అందరూ తప్పనిసరిగా వినాల్సిందేన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దారుణం అరుణ లక్ష్మీనారాయణ,ఆధ్యాత్మిక రథసారథులు కట్టెకోల లక్ష్మీనారాయణ,ఏనుగుల ఎల్లయ్య ,మెరుగు మల్లేశ0,కొక్కుల రాజేశం, వెంగళ కమలాకర్,భక్తులు పాల్గొన్నారు.

# బిసి యువజన సంఘం జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య కోనరావుపేట**



బిసి యువజన సంఘం జిల్లా క్యాలెండర్ ను ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదివారం ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో బిసి యువజన సంఘం జాతీయ కార్యదర్శి ఈడుగురాల సురేష్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు పాకాల శ్రీకాంత్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దూరి శ్రావణ్ కుమార్ కోనరావుపేట సోషల్ మీడియా కన్వీనర్ పాకాల వినయ్ గౌడ్, శ్రీను కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

# ఆ జ్ఞాపకాలు మధురమైనవి మరువలేనివి 20 ఏళ్ల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు

**సూర్య ముస్తాబాద్**

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం భావోద్వేగాల నడుమ ఘనంగా సాగింది. జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు, ఆదివారం రోజున పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక గూడెం గ్రామ వెంకటేశ్వర టెంపుల్ లో ర్వహించుకున్నారు. 2004-2005 స%శ%వత్సరపు పదో తరగతి పూర్వ విద్యార్థులు 20 యేండ్ల తరువాత ఒకరి నొకరు కలుసుకుని ఆత్మీయంగా పలకరించుకున్నారు. నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. విద్య బుద్దులు నేర్పిన నాటి గురువులను పూర్వ విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ సమ్మేళనంలో గురువులు వెంకటచారి,రవి,శ్రీనివాస్,వెంకటేష్,అనంత చారి, పూర్వ విద్యార్థులు ప్రసాద్,శ్రీకాంత్,నరేష్,కైలాష్,మల్లేష్,శ్రీకాంత్,రమేష్, నవీన్ చారి,రాజు, తిరుపతి,సంగీత,సుమలత,మల్లీశ్వరి, జుబెద బేగం, వనిత, అనిత,రూప,స్రవంతి,లావణ్య,అరుణ,రజిత తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ దంపతుల బదిలీ ప్రక్రియకు కృషి

## - ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల**

ఉపాధ్యాయ దంపతుల బదిలీ ప్రక్రియకు కృషి చేస్తా అని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిని కరీంనగర్ జిల్లాలోని ఉపాధ్యాయ దంపతులు ఆదివారం కలిసి తమ సమస్యలు విన్నవించుకున్నారు. రెండేళ్లుగా స్పౌజ్ బదిలీల కోసం ఎదురుచూస్తున్నామని గత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కారం కాలేదని వాపోయారు. ఉపాధ్యాయ దంపతులను వెంటనే బదిలీలు చేపట్టేలా కృషి చేయాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.317 జీ ఓ తెర పైకి తీసుకు వచ్చి, జోనల్ విధానం ఇష్టారాజ్యంగా రూపొందించడంతో భార్య ఒకచోట, భర్త



మరోచోట విధులు నిర్వర్తించడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉమ్మడి జిల్లా ల ప్రాతిపదికన ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలతో చర్చించి, జోనల్ విధానం ఏర్పాటు చేయాలని, తను శాసన మండలి లో సైతం మాట్లాడానని గుర్తుచేశారు.గత ప్రభుత్వం ఉపాధ్యాయ దంపతులను 19 జిల్లాల్లో బదిలీలు చేపట్టి, మిగిలిన 13 జిల్లాల్లో బదిలీల ప్రక్రియ నిలిపివేసి వివక్ష చూపడం సరికాదని జీవన్ రెడ్డి అన్నారు.ఉపాధ్యాయ దంపతుల బదిలీలు కేంద్ర ప్రభుత్వ గెజిట్లోనే ఉందని, 1655 సర్క్యులర్ ప్రకారం ఉపాధ్యాయ దంపతుల బదిలీలు సరైనవేనని హైకోర్టు సైతం పేర్కొందని గుర్తు చేశారు. ఉపాధ్యాయ దంపతుల బదిలీ అంశాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని, మానవీయ కోణంలో సాధ్యమైనంత తొందరగా బదిలీ ప్రక్రియ చేపట్టేలా కృషి చేస్తానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా స్పౌ జ్ ఫోరం కన్వీనర్ ఎం చంద్రశేఖర్ రెడ్డి, కో కన్వీనర్ కే జీవన్ రెడ్డి, కే.లక్ష్మీపతి, సిహెచ్. రామకృష్ణ, పి.వీరేందర్, జి.శ్రీనివాస్ రెడ్డి, బి.శంకర్, సిహెచ్.సరిత, కే.పద్మావతి, బి.కవిత తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ఆర్టీసీ పల్లె వెలుగు బస్సుకు ప్రమాదం

## - రెండు టైర్లు ఒక్కసారిగా ఊడిపోయి ప్రమాదం

## - ప్రమాద సమయంలో బస్సులో 42 మంది ప్రయాణికులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డిపోకు చెందిన పల్లె వెలుగు అద్దె బస్సు ఆదివారం మధ్యాహ్నం ప్రమాదానికి గురైంది. హుజురాబాద్–హన్మకొండ రూట్ లో వెళ్తున్న బస్సు.. ఎల్కతుర్తి సమీపంలోకి రాగానే వెనుక ఎడమవైపున్న రెండు టైర్లు ఒక్కసారిగా ఊడిపోయాయి. ఈ ప్రమాదంలో బస్సు కొద్దిగా డ్యామేజ్ అయింది. ప్రమాద సమయంలో బస్సులో 42 మంది ప్రయాణికులు ఉన్నారు. అద్దె బస్సు డ్రైవర్ రాజు అప్రమత్తమై.. బస్సును వెంటనే ఆపడం వల్ల ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు. ఈ ప్రమాద ఘటనపై వెంటనే టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ గారు విచారణకు ఆదేశించారు. పూర్తి వివరాలతో సమగ్ర నివేదికను అందజేయాలని అధికారులను నిర్ధేశించారు. హుజురాబాద్ డిపోకు చెందిన అద్దె పల్లె వెలుగు బస్సు ఓవర్ లోడింగ్ వల్లే ప్రమాదానికి గురైనట్లు వస్తోన్న వార్తలు పూర్తి అవాస్తవం. ప్రమాద సమయంలో బస్సు 40 కిలో మీటర్ల వేగంతో వెళ్తోంది. అప్పుడు బస్సుల్లో 42 మంది ప్రయాణికులున్నారు. ప్రమాదం జరగగానే.. బస్సులోని 42 మందిని సురక్షితంగా మరొక బస్సులో టీఎస్ఆర్టీసీ అధికారులు పంపించారు. ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. ప్రమాద సమయంలో 80 మంది ప్రయాణికులు బస్సులో ఉన్నట్లు జరుగున్న ప్రచారం అవాస్తవం అని టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ తెలిపారు. అద్దె బస్సు ప్రమాదంపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలను తీసుకోవాలని అధికారులను ఆదేశించామని ఆయన పేర్కొన్నారు. అద్దె బస్సుల నిర్వహణ విషయంలో వాటి యజమానులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. తరచూ తనిఖీలు చేస్తూ.. తమ బస్సులను ఎప్పుడూ ఫిట్ గా ఉంచుకోవాలని సూచించారు. బస్సుల నిర్వహణ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, సురక్షితమైన ప్రయాణానికి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకుండా పూర్థి సామర్థ్యంతో బస్సులను నడపాలన్నారు. ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉన్న ప్రమాదాలు సంభవిస్తాయని హెచ్చరించారు.

# 30 సంవత్సరాల నుండి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు

## - ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

30సంవత్సరాల నుండి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేయటం జరిగింది అని, అన్ని వర్గాల సహకారంతో ఇప్పటి వరకు అనేక ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేశానని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పావని కంటి ఆసుపత్రి, ఆపి, రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 12 మంది నిరుపేదలకు ఆదివారం ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించి,ఉచిత కంటి అద్దాలు,మందులు



పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కు కోరగానే తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి కెసిఆర్ మెడికల్ కాలేజీ మంజూరు చేశారని 500 కోట్ల తో పనులు జరుగుతున్నాయి అన్నారు.100 పైగా ప్రభుత్వ వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నారు అని అన్నారు. 4గురు కంటి వైద్యులు సైతం అందుబాటులో ఉన్నారని ప్రజలు వారి సేవలు ఉపయోగించుకోవాలని అన్నారు.కంటి చికిత్స చేసుకున్న వారు కంటిని దుమ్ము ధూళి నుండి కాపాడుకోవాలని కన్ను చాలా సున్నితమైనది అని అన్నారు. ఈ కార్యక్రమంలో డా.విజయ్,కౌన్సిలర్ పిట్ట ధర్మరాజు,ప్రసాద్,హాస్పిటల్ సిబ్బంది ,నాయకులు తదితరులు ఉన్నారు.

# మిని ఆడిటోరియం నిర్మించే దిశగా అడుగులు వేద్దాం

## -పొన్నం రవిచంద్ర

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ ఫిలిం సొసైటీ పై అంతస్తుపై 100 సీట్ల మినీ ఆడిటోరియం నిర్మించే దిశగా కృషి చేద్దామని కఫీసో అధ్యక్షులు పొన్నం రవిచంద్ర అన్నారు. ఫిలిం భవన్ లో ఆదివారం కరీంనగర్ ఫిలిం సొసైటీ 47వ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ కఫీసో ఆధ్వర్యంలో యూట్యూబ్ ఛానల్ ఏర్పాటు చేసి తొలి ప్రయత్నం గా బిఎస్ నారాయణ డాక్యుమెంటరీ నిర్మించి ఛానల్ ద్వారా రిలీజ్ చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. స్థానిక సినీ కళాకారుల ప్రోత్సహించేందుకు చిన్ని తెర కార్యక్రమాన్ని కొనసాగాలని నిర్ణయించినట్లు చెప్పారు అనంతరం 2024 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పొన్నం రవిచంద్ర కార్యదర్శి గా కె.లక్ష్మీ గౌతమ్,కోశాధికారిగా చెన్న అనిల్ కుమార్ , ఉపాధ్యక్షులుగా కోల రామచంద్రారెడ్డి, సయ్యద్ ముజాఫర్, సంయుక్త కార్యదర్శి గా కొమరవెల్లి వెంకటేశం, తోడుపునూరి దశరథం,కార్యవర్గ సభ్యులుగా మాడిశెట్టి గోపాల్, గాజోజు నాగభూషణం, అన్నవరం దేవేందర్, ఆర్ వెంకటేశ్వరరావు, నార్ల



చంద్రమౌళి, ఇనగర్తి రమేష్, కే లక్ష్మణ్ కుమార్, టి అశోక్ రావు, మునిపల్లి ఫణిత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా కఫీసో సలహాదారు వారాల మహేష్, గంగాధర్, గంగారావులు వ్యవహరించారు.






# రాజకీయ జోక్యాన్ని లేకుండా చూస్తాం

## -రూ.29 వేల కోట్ల బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

## -ఏఐటీయుసీ రాష్ట్ర అధ్యక్షులు యూసఫ్

**సూర్య-గోదావరిఖని:**

సింగరేణి సంస్థకు పూర్వ వైభవం రావాలంటే అది కేవలం ఏఐటీయుసీ తో మాత్రమే సాధ్యమని, సింగరేణిలో రాజకీయ జోక్యం లేకుండా చూస్తామని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు యూసఫ్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఇక్కడి భాస్కర్ రావు భవన్ లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్యతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. సింగరేణి కాలరీస్ మనుగడ ఏఐటీయుసీ తోనే సాధ్యమని పదేళ్లుగా గుర్తింపు సంఘం గా ఉన్న టిబిజికేఎస్ యూనియన్ హయాంలో సింగరేణి లో విపరీతంగా రాజకీయ జోక్యం పెరిగి సంస్థ నిర్వీర్యం బాట పట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. జెన్కో, ట్రాన్స్ కో సంస్థలు సింగరేణి బొగ్గు ను, కరెంటు ను వాడుకొని దాదాపు రూ.29 వేల కోట్ల వరకు బకాయి పడ్డారని, బకాయిలను ఇప్పించడం లో గత గుర్తింపు సంఘం టిబిజికేఎస్ యూనియన్ వైఫల్యం చెందిందని వారు ఆరోపించారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇట్టి బకాయిలు సింగరేణి సంస్థకు చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ పరిపుష్టి కోసం, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం డిసెంబర్ 27 న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో నక్షత్రం గుర్తుపై ఓటు వేసి ఏఐటియుసి ని గెలిపించాలని వారు కోరారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, నాయకులు రంగు శ్రీనివాస్ తో పాటు ఇతర ప్రతినిధుల పాల్గొన్నారు.